ఒకటి, ఆరు తరగతుల్లో ప్రవేశాలు పెరగాలి : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి, ఆరో తరగతుల్లో ప్రవేశాలు పెరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖాధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈఏడాది 1, 6వ తరగతుల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, విద్యార్థులు చేరేలా శ్రద్ధ కనబరచాలని అన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, వీఆర్ఓల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రవేశాలన్నీ ఈ డ్రైవ్ ద్వారా భర్తీ కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పాటు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, నోట్ బుక్స్ తదితర సామాగ్రి కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లికి వందనం కింద రూ.15వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇన్ని వసతులు, లబ్ధిని చేకూర్చే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు ప్రతీ ఏటా పెరగాలని, ఆ దిశగా తల్లితండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ (పెన్) కేటాయించాలని, ఆనెంబరు ఉంటేనే విద్యార్థి రిజిస్టర్ అయినట్లవుతుందని తెలిపారు. తద్వారా తల్లికి వందనం వర్తిస్తుందని, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని, లేనియెడల వాటికి దరఖాస్తు చేయించి పెన్ పొందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో జూలై 1నాటికి ఈప్రక్రియ పూర్తికావాలన్నారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనకదుర్గ, మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తిరుమలరావు శ్రీనివాసరావులు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బూరి తిరుమలరావు, తాండ్రోతు శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్ మరియు బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన పార్వతీపురం మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు తెలిపారు.

ఎస్సై ఆధ్వర్యంలో నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: ప్రస్తుత తరుణంలో నేరాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లేకుంటే భవిష్యత్తు ఇబ్బందుల పాలు అవుతుందని చెనమెరంగి పోలీస్ స్టేషన్ ఎస్సై పి.అనిష్ అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో గవరంపేట పంచాయితీ లో గ్రామ ప్రజలకు నేరాలపై అవగాహన కల్పిస్తూ వారికి తగు జాగ్రత్తలు తెలియజేశారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ రోడ్డు భద్రత నియమాలు మహిళలపై జరుగుతున్న అరాచకాలు డ్రగ్స్ నియంత్రణ తదితర నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మీ దృష్టిలో ఇటువంటి నేరాలు జరిగితే వెంటనే 91211 09478 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు ఏ ఎస్ ఐలు పత్తిక కాసులు బిడ్డిక తమ్మయ్య హెడ్ కానిస్టేబుల్ సోములు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నాడు మంగళగిరిలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి సీనియర్ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, పార్టీ అధినేత చంద్రబాబు మార్గనిర్దేశకత్వాన్ని, ఆలోచనలను వారితో పంచుకున్నారు. గతఏడాదికాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు కలుగుతున్న లాభాలను ప్రచారం చేయాల్సి ఉందని చెప్పారు.

సవర భాష లిపి పరిరక్షణకై సమావేశం

విశాలాంధ్ర-సీతంపేట :మండలం నవుగూడ గ్రామంలో ఆదివారం సగర భాష లిపి పరిరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ మరియుఒడిస్సా రాష్ట్రాలు కలిసి ఉమ్మడి సమావేశం జరిగినది. ఈ సమావేశంలో శ్రీ రామ్ ప్రసాద్ గోమాంగో, దిగాన్ని గోమాంగో, సవర ఆనందరావు ,సవర. కరువయ్య, సవర కేతనో మరియు కె. కామేశ్వరరావు ఏ వై ఎన్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ మీటింగు ప్రతినెల చివరి ఆదివారం జరుగుతుందని దిగాన్ని గురువు తెలిపారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నను కలిసిన తోటపల్లి దేవస్థానం కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ఇంచార్జి మంత్రి , వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును తోటపల్లి దేవస్థానం కమిటీ సభ్యులు ఇటీవల పార్వతీపురంలో కలిసి ఆలయ అభివృద్ధి గూర్చి సహకారాన్ని అందించాలని కోరారు.గతంలో రెండుసార్లు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు తనను కలిశారని, దేవాలయం పునర్ ప్రతిష్టకు తనను ఆహ్వానించారని, కొన్ని కారణాల వలన రాలేక పోయానని,తోటపల్లి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.జూలై 31న జరుగు వానప్రస్థాశ్రమ ప్రారంభోత్సవానికి రావాలని కోరారు.మంత్రిస్పందించి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, మంత్రికి తోటపల్లి అభివృద్ధి పనులు గురించి చెబుతూ ట్రస్ట్ సహకారముతో, దాతల విరాళాలతో దేవాలయం సర్వాంగ సుందరంగా నిర్మాణం జరుగుతుందని వివరించారు.ఈసందర్భంగా గుమ్మడి సంధ్యారాణిమాట్లాడుతూ తన పెళ్లి తోటపల్లిలోనే జరిగిందని మంత్రితో తన ఆనందంను పంచుకున్నారు. కళ్యాణ మండపం లేనిలోటును తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు అన్ని వివరాలతో దరఖాస్తు ఇమ్మని ట్రస్ట్ సభ్యులను కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో తోటపల్లిలోకళ్యాణ మండలం తీసుకు రావడానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.మంత్రిని కలసిన వారిలో ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ డి. పారి నాయుడు, ఎంపిటిసి మరడాన సింహాచలం, కోశాదికారి తామాడ దుర్గారావు, టెంపుల్ కాబోయే చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, టెంపుల్ ట్రస్ట్ పిఆర్ఓ శంబంగి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తవిటినాయుడు, మార్కొండ గౌరునాయుడు, శ్రీసర్వేశ్వర రావు , సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, ఎంపిటిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసులకు న్యాయం జరగడం లేదు: ఎజెఎసి ఆవేదన



విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన సామాజిక భవనంలో ఆదివారం ఆదివాసి హక్కుల సాధన ఐక్యసంఘాల కార్యచరణ సమితి (ఎజెఎసి) పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంశాలు చర్చించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న 250 నకిలీ గిరిజన కులధృవీకరణ పత్రాలు రద్దు చేయమని ఆదివాసి సంఘాలు ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు దర్యాప్తు చేయడం లేదని, ఒకటి రెండు కేసులు దర్యాప్తు జిల్లా స్థాయి అధికారులు చేపట్టినా ఉదాసీన వైఖరి అవలంబిస్తూ ఆదివాసులకు న్యాయం జరగడం లేదని ఎజెఎసి తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. అమాయకులైన గిరిజన హక్కులను కాపాడుటలో భాగంగా తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మరియు సుప్రీంకోర్టు దావాలపై న్యాయ ఆర్థిక సహాయం ఐటిడిఎల ద్వారా ఇప్పించాలని కోరారు. 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల వలసలు పెరిగి ప్రభుత్వ, ఆదివాసి భూములను ఆక్రమించుకొని వాణిజ్య సముదాయాలు ఇల్లు నిర్మించుకొని అనుభవిస్తున్నప్పటికీ పలు ఫిర్యాదులు అధికారులకు ఇచ్చినా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం జరుపు తున్నారు కానీ ఆదివాసులు సుదూర ప్రాంతాల నుండి సమస్య పరిష్కారం కొరకు వచ్చినప్పుడు ఆదివాసుల సమస్య లు భిన్నమైనవి కష్టతరమైనవని కేవలం ఐటిడిఎ పిఓ ద్వారా ప్రత్యేకంగా జరపాలని ఎజెఎసి గా విజ్ఞప్తి చేశారు. ఐటిడిఎ గిరిజన సమస్యలు పరిష్కారంలో భాగంగా ఐటిడిఎ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకపోవడం చాలా దారుణమని, నూతన ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేసి గిరిజనులకు ప్రత్యేక డిఎస్సీ ఏర్పాటు గురించి తీర్మానం చేయించాలన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో గిరిజన వసతి గృహాల్లో వైద్య సిబ్బంది ఎఎన్ఎం లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కొండగొర్రి ధర్మారావు, జిల్లా గౌరవాధ్యక్షులు నిమ్మక జయరాజు, ముఖ్య సలహాదారులు ఆరిక నీలకంఠం, ప్రధాన కార్యదర్శి జయన్న, వైస్ చైర్మన్ రొబ్బా లోవరాజు, తాడంగి రామారావు, గౌరమ్మ, పల్ల సురేష్, వెంకటేశ్వరరావు, మల్లయ్య, బిడ్డిక రామారావు, ఎం. త్రినాథ, వి. తిరపతి, ఎం. శివుడు, మగ్గయ్య, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. ..

మరిపివలస ఎస్సీబాలికల వసతిగృహంలో చదువుపై దృష్టి సారిస్తున్న బాలికలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని మరిపివలస గ్రామంలోఉన్న సాంఘీక సంక్షేమశాఖ ఎస్సీ బాలికల వసతిగృహంలో బాలికలతో వసతి గృహం కళకళలాడుతుంది. 103మంది బాలికలు ఉండగా, వారిలో 90శాతంపైగా హాజరు వసతిగృహంలో ఉండటం స్పష్టంగా కనిపించింది. వసతిగృహంలో ప్రవేశాలు కూడా బాగా పెరగడంలో అప్పటి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఓలేటి తవిటి నాయుడు,ఉపాధ్యాయులు, వసతి గృహసంక్షేమశాఖాదికారి బివి ఎన్ గౌరీశ్వరి,సిబ్బందిల కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. ఆదివారం విశాలాంధ్ర వసతిగృహంకు వెళ్లేసరికి వారంతాశ్రద్ధతో హాల్లో కూర్చొని శ్రద్ధగా చదువుకోవడం వారిలో చదువుపై ఉన్న ఆసక్తి తెలిసింది. తమ వసతిగృహంలో మేడం, సిబ్బంది తమను బాగా చూసుకుంటారని, ట్యూటర్లు కూడా శ్రద్ధతో స్టడీ అవర్స్ నిర్వహించడం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటామని వారంతా తెలిపారు. వారానికి వసతిగృహంలో మూడురోజులు చికెన్, రెండు రోజులు గ్రుడ్లు,బిర్యానీ, రెండురోజులు కూరగాయల భోజనం, స్నాక్స్ ఇవ్వడం వంటి సౌకర్యాలు వసతిగృహంలో ఏర్పాటువల్ల ఆరోగ్యంగా ఉండి చదువుపై దృష్టి సారిస్తున్నట్లు వారంతా చెప్పారు. వసతి గృహం వార్డెన్ తమపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరినీ క్రమశిక్షణతోఉంచి బాగా చదువుకోవడం వలన కలిగే అవకాశాలు గూర్చి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం జరుగుతుందని వారు చెప్పారు.వసతిగృహం ప్రక్కనే మండల పరిషత్ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండటం, అక్కడ హెచ్ఎం విజయలక్ష్మి, ఇంచార్జి హెచ్ఎం ఓలేటి తవిటినాయుడు, ఉపాధ్యాయులు శ్రద్ధవలన మంచి మార్కులు సాధించేలా చదువుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు, జిల్లా అధికారులు ఆదేశాలు, సూచనలతో మరిపివలస ఎస్సీ బాలికల వసతిగృహంలో బాలికల ప్రవేశాలు కల్పించడం, వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు వార్డెన్ బి వి ఎన్ గౌరీశ్వరి తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ, వసతిగృహంలోఉన్న బాలికలను తమ పిల్లలుగా గుర్తించి వారిపై శ్రద్ధతీసుకుంటున్నట్లు తెలిపారు. తాను , తన సిబ్బంది అందుబాటులో ఉండి పిల్లలను వసతిగృహంలో చక్కగా ఉండేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. వసతిగృహంలో ప్రవేశాలలో, క్రమశిక్షణలో స్థానిక పెద్దలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సహాయ సహకారాలు మరువలేనివని వసతి గృహ సంక్షేమ శాఖఅధికారి గౌరీశ్వరి తెలిపారు. పదో తరగతిలో కూడా శతశాతం ఫలితాలని సాధిస్తున్నట్లు తెలిపారు.

గిరిజన విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరం కారాదు

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-అనంతగిరి: పాఠశాలలు మూసివేసిన కారణంగా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్న వార్త కథనాలపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు స్పందించారు. అరుకు మండల పరిధిలో పాఠశాలలు ఉపాధ్యాయులు లేని కారణంగా మూసివేసినట్లు వచ్చిన వార్తా కథనాలపై ఆయన స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులు గిరిజన విద్యార్థులు విద్యావకాశాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అరుకు మండలంలో లోతేరు పంచాయతీ పరిధిలోనే అత్యధికంగా పాఠశాలలు టీచర్ లేక మూతపడ్డాయని లోతేరు పంచాయతీ పరిధి వంతలగుడ, తోడుబంద, ఈదారి, దంసానివలస, బొరకాలవలస, లండిగుడ, కాగువలస, తడకతర పాఠశాలలు ఇప్పటికీ తెరుచుకోలేదనే పత్రిక కథనాలలో కథనాలు వచ్చాయి. వీటిపై చైర్మన్ శంకరరావు స్పందిస్తూ గిరిజన విద్యార్థులలో బడి ఈడు పిల్లలందరూ విద్యనభ్యశించేలా చూడాలన్నారు. ఆయా గ్రామాలలో విద్యార్థుల పాఠశాల విద్యపై క్షేత్ర స్థాయిలో విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాని కోరారు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమైనందున, విద్యార్థులు పాఠశాలలకు వచ్చి చదువుకునేలా చూడాలన్నారు. వెంటనే అవసరమైన చోట ఉపాధ్యా యులను ఏర్పాటు చేయాలన్నారు.

జి. మాడుగులలో ఎడతెరిపిలేని వర్షం

విశాలాంధ్ర-జి.మాడుగుల : అల్ప పీడన ద్రోణి ప్రభావంతో మండలంలో ఈ దురు గాలు లతో భారీ వర్షం కురిసింది. ఆదివారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి రహదారులు బురదమయంగా మారింది. ప్రధానంగా జాతీయ రహదారి పనులు జాప్యంతో జి. మాడుగుల నుండి పాడేరు వెళ్లే మార్గం రహ దారి అస్త వ్యస్తంగా మారడంతో వాహన దారులు అవస్థలు పడుతున్నారు.

రోడ్డుపై కూలిన భారీ వృక్షం

విశాలాంధ్ర-జీకే విధి : ఆర్ వి నగర్ సమీపంలో భారీ వృక్షం రోడ్డు పైన కూలడంతో వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. జీకే వీధి ఎస్సై అప్పలనూరి ఆధ్వర్యంలో వృక్షాన్ని జెసిబి సహాయంతో రోడ్డు పక్కకు తొలగించారు. దీంతో వాహన దారులు, ప్రయాణికులు, ద్వి చక్ర వాహనదారులు, ఊపిరి పీల్చుకున్నారు. వాహనదారులు జీకే వీధి ఎస్ ఐ అప్పల సూరి కి అభినందనలు తెలిపారు.

డ్రైనేజీలు లేక అవస్థలు

నివాస గృహాలకు చొరబడుతున్న వరద నీరు
డ్రైనేజీలు నిర్మించి వరద నీరును అరికట్టాలి
మండల కేంద్ర వాసులు డిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా గత నాలుగు రోజుల నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా మండల కేంద్రంలోని డ్రైనేజీలు లేక వరద నీరు నివాస గృహాలకు చొరబడుతుందని మండల కేంద్రవాసులు అంటున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలోని మద్దిరాల. నిరీక్షణ రావు నివాస గృహానికి ఏకధాటిగా నాలుగు రోజులపాటు కురుస్తున్న వర్షాలకు సరైన డ్రైనేజీ లేక కొండ వాగుల నుంచి ప్రవహించి వచ్చే వరద నీరంతా ఆయన నివాస గృహానికి చొరబడడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సరైన డ్రైనేజీలు నిర్మించకపోవడం వల్లే వరద నీరంతా నివాస గృహాలకు చొరబడుతుందని ఆయన వాపోయారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో సరైన డ్రైనేజీలు లేకపోవడం వల్లే కురుస్తున్న వర్షాలకు కొండ వాగుల నుంచి ప్రవాహంతో వస్తున్న వరద నీరంతా గ్రామంలో చొరబడుతుందని మండల కేంద్ర వాసులు వాపోతున్నారు. మండల కేంద్రం పేరుకే తప్ప సరైన మౌలిక వసతులు లేవని, అన్ని కార్యాలయాల శాఖ అధికారులు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో ఏ యొక్క విషయం కూడా పట్టించుకోకపోవడం విచారకరమని మండల కేంద్ర వాసులు వాపోతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో డ్రైనేజీలు నిర్మించి వరద నీరును అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

-తీవ్ర గాయాలు

- ప్రథమ చికిత్స అనంతరం విశాఖకు తరలింపు

విశాలాంధ్ర-చింతపల్లి: మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల సమీపంలో నడచి వెళుతున్న గురుకుల కళాశాలకు విద్యార్థుడిని ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో కళాశాల విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్సు కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో విద్యార్థికి ఎడమ కాలు, ఎడమ చేయి విరగడంతో స్థానిక వైద్యులు, సిబ్బంది ప్రథమ చికిత్సఅందించారు. అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి కి తరలించారు. ఈ సంఘటన శనివారం రాత్రి గ్రామ సరిహద్దులో గల ఏ పి ఆర్ జూనియర్ కళాశాల సమీపంలో చోటు చేసు కుంది. ఈ సంఘటన కు సంబంధించి ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు, శనివారం రాత్రి స్థానిక ఏ పి ఆర్ జూనియర్ కళాశాల కు చెందిన విద్యార్థి దుంపా యేసు రత్నం (17)నడచి వెళుతున్న సమయంలో చింతపల్లి నుంచి చిన్నగెడ్డ వైపు వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి బైక్ తో ఢీ కొట్టాడు.. ఈ సంఘటనలో కాలేజ్ విద్యార్థి (జి మాడుగుల సమీపం లోని కొత్తూరు గ్రామానికి చెందిన) యేసు రత్నం (17) కు ఎడమ చేయి, ఎడమ కాలు ఫ్రాక్చర్ అయినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీంతో ప్రథమ చికిత్స అనంతరం ఉన్నత వైద్యానికై విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి చింతపల్లి ఏ పి ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్టు తెలిసింది.

టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోండి

ఎఫ్‌పీఓ డైరెక్టర్ ఇంద్రరాణి

విశాలాంధ్ర-చింతపల్లి : భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఎం ఆర్) వారి సహకారం తో లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా అందజేసిన టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల ఎఫ్ పి ఓ డైరెక్టర్ కూడా ఇంద్ర రాణి అన్నారు. ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (%××వీ=%)వారి సహకారంతో అందచేసిన టార్పాలిన్ లను సొసైటీలో సభ్యులు గా ఉన్న ఎస్. సి (%జాజ%) రైతు సభ్యులకు బోర్డు సభ్యుల సమక్షంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి ఎస్ సీ రైతులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో చేరుట వలన నాబార్డ్ మరియు భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ వంటి సంస్థల ద్వారా అందించు పథకాలు వినియోగించు కోవచ్చని సూచించారు. అదే క్రమంలో రైతులు పండిచిన పంటలను నేరుగా అమ్మకుండా విలువ జోడింపు చేసి అమ్మకాలు చేయడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చన్నారు ఈ ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి ఆసక్తి గల రైతులు సంఘంలో సభ్యులు గా చేరితే ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. చిరుధాన్య విత్తనాలైన కొర్రలు, చోళ్ళు,సామెలు, జొన్నలు కూడా అందుబాటులో వున్నాయని, కావలసిన రైతు ఉచితం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

టీడీపీ ముంచంగిపుటు మండల ఎన్నికల అబ్జర్వర్ గా పాండురాజు

విశాలాంధ్ర-జీకేవీధి: అరకు నియోజకవర్గం, ముంచింగ్ పుట్ మండలానికి సంబంధించితెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ గా వాడేలు పాండురాజు నియమితులయ్యారు. గూడెంకొత్త వీధి మండల క్లస్టర్ ఇంచార్జ్ గా పనిచేస్తున్న పాండురాజును అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో పాండురాజు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను సంస్థాగత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికి పార్టీ ఎపుడు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీ పరంగా సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని అయన స్పష్టం చేసారు. పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కష్టపడి పనిచేసే తన లాంటి కార్యకర్తలకు ఇంతటి సదవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే ఇంచార్జీ గిడ్డి ఈశ్వరికి, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

దారకొండ సంతలో సిపిఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం దారకొండ సంతలో సిపిఐ మండల కార్యదర్శి భగవాన్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రతి దుకాణంలో తమకు తోచిన కాడికి పార్టీ అభివృద్ధికి విరాళాలు ఇచ్చి పార్టీకి తోడ్పడాలని కోరారు. ఈ సంద్భంగా నాయకులు మాట్లాడుతూ సోషలిజం లక్ష్యంగా సమసమాజ స్థాపన కోసం సీపీఐ గత 99 సంవత్సరాల కాలంలో అనేక సమరశీల పోరాటాలు చేసిందన్నారు. గొప్పత్యాగాలు చేసిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. పార్టీని, దాని కార్యకలాపాలకు ప్రోత్సహించడం కోసం అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర విష్ణుమూర్తి, దారకొండ పంచాయతీ వైస్ సర్పంచ్ నారాయణ, మండల సహాయ కార్యదర్శి నర్సింగ్, ఆళ్ల గోవిందా, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత లేని బస్కీ తారు రోడ్డు నిర్మాణం

-గుత్తేదారు -ఇష్టరాజ్యం- అధికారుల పర్యవేక్షణ లోపం

విశాలాంధ్ర-అరకులోయ: మండలం లోని మారుమూల బస్కిపంచాయితీ రోడ్డు నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారు ఇష్టరాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని బస్కి పంచాయితీ పిసా కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆరోపించారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందని తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలని అయన కొరారు. అలగే సీసీ ర్యాంప్ వద్ద మట్టి తీసి బురద మయమైన రోడ్డును పరిశీలించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ నందిగూడ జంక్షన్ నుండి బస్కి వరకు రోడ్డు తారు రోడ్డు నిర్మాణం కోసం పంచాయితీ రాజ్ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ నిధులు 3 కోట్ల 30 లక్షలు మంజూరు చేశారని ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ ద్వారా గుత్తేదారు రోడ్డు పనులు చేస్తున్నారని సీసీ ర్యాంపుల వద్ద మట్టి తీసి వదిలేశారని వర్షాలకు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొందని బస్కీ నుండి నందిగూడ జంక్షన్ వరకు రోడ్డు పై తారు పూసి వదిలేశారని కొన్ని నెలల్లోనే పెచ్చులు ఊడిపోతాయని నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ ప్రభుదాస్,హరి,చంటి,కొర్రా మత్యరాజు ధనేశ్వరావు పాల్గొన్నారు.

జీవో-3 పై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



విశాలాంధ్ర-పాడేరు: నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న జీవో నెంబర్ 3 పై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారని అన్నారు గతంలో స్థానిక ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించే వారని, దానికి అవకాశం ఉన్న జీవో నెంబర్ 3 ని రద్దు చేయడం వల్ల ఆ అవకాశం కోల్పోయారని అన్నారు తక్షణమే జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని వర్షాకాల సమయంలో ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరింత అనారోగ్యానికి గురవుతున్నారని వారికి వైద్యం అందించడంలో వైద్యులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. జన్మన్ పథకం ద్వారా పేరుకు మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని వాటికి సకాలంలో బిల్లులు చెల్లించక మొదటి దశలోనే ఆగిపోయాయని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కాక రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంటికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల సమస్యలపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్ మాట్లాడుతూ జిల్లాలో జీసిసి కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని చాలీచాలని జీతంతో కాలం వెళ్లబుచ్చుతున్నారని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక భరోసా కోల్పోయారని అన్నారు.

గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం రావడం అదృష్టం

చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: వైకాపా గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆ పదవిలో తనను నియమించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అతి సామాన్య కార్యకర్త అయిన తనకు జెడ్పీటీసీ గా అవకాశం కల్పించడమే గాక, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి పార్టీ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి అందరినీ కలుపుకొని సమర్థవంతంగా పనిచేస్తానన్నారు .కష్టపడి పనిచేసే నాలాంటి కార్యకర్తలను గుర్తించి ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే నా అభిమాన నాయకుడు అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అదే క్రమంలో తన ఉన్నతిని కోరుకునే ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అని తెలిపారు.

ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మినాయుడు ఆధ్వర్యంలో సదస్సు

విశాలాంధ్ర-బెలగాం: ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి ఉందని విద్య వైద్యం త్రాగునీరు సాగునీరు పరిశ్రమలైతే చెప్పుకోవడానికి ఏమీ లేవని ఉన్న ఉత్తరాంధ్రలో ఏకైక విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కూడా ఈ పాలకులు ప్రైవేటు వారికి అమ్మకం చూపడానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఇంకోటి ఉంటుందా అని ప్రశ్నించారు. ఈ ఉత్తరాంధ్రలో ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదని దానితో ఆనాటి నుండి ఈనాటి వరకు ఉపాధి కొరకు ఇక్కడి ప్రజలు వలస పోతున్నారని ఇక చదువుకున్న పిల్లలు ఈ ప్రాంతంలో ఏ ఒక్క పరిశ్రమ లేకపోవడంవలన ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఇచ్చట వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వలన ఉత్తరాంధ్ర ఉత్తి ఆంధ్రగా మారిపోయిందని విమర్శించారు. కాబట్టి రాజకీయ దోపిడీదారులకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉత్తరాంధ్రను ప్రత్యేక రాష్ట్రం సాధించుకుందామని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుక్క భాస్కర్ రావు, వంగల దాలి నాయుడు, గంట జగన్నాథం, గణపతిరావు, కృష్ణమూర్తి నాయుడు, వెంకట నాయుడు, సత్యంనాయుడు, సన్యాసిరావు, అప్పలనాయుడు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ హీటర్ షాక్ కొట్టి యువకుడి మృతి



విశాలాంధ్ర-చింతూరు: చింతూరు మండలం లోని వంకగూడెం గ్రామం లో ఆదివారం విషాదం చోటు చేసుకొంది. మడివి క్రిష్ణ (24) విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. వేడి నీళ్ళు కాసేందుకు బకెట్లో ఉంచిన హీటర్ బయటకు తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతి చెందాడన్నారు. అతని తండ్రి చిన్న వయసులోనే మృతి చెందగా చేతికి అంది వచ్చిన కుమారుడు మృతి తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

సంస్థగత ఎన్నికలకు కమిటీలు నియామకం

విశాలాంధ్ర-జి.మాడుగుల : రానున్న సంస్థ గత ఎన్నికల కు గ్రామ కమిటీలు నియామి స్తునట్టు జి. మాడుగుల మండల ఎన్నికల పరిశీలకులు ఎస్. ఆర్ రెహమాన్ తెలిపారు. అయన ఆధ్వర్యంలో ఆదివారం కె. కో డాపల్లి, కుంబిడిసింగి, వంతల, పెద్దలోచలి, సొలభం, వంజరి, గడుతూరు, గెమ్మెలి పంచాయితీ ల్లో గ్రామ కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్. అప్పలరాజు, నాయకులు సొమెలి చిట్టిబాబు, వి. కొండలరావు, కె. కళ్యాణం, ఎస్. నాగబ్బాయి, వి. చిరంజీవి నాయుడు, ఎల్. బాలయ్య దొర, పి. భీంబాబు, ఎంపిటిసి, సర్పంచులు పాల్గొన్నారు.

జూదం,కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఎస్సై అప్పల రాజు

విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై అప్పల రాజు ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు.ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ,జూదాలు, కోడిపందాలు ఎవరైనా నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైన జూదాలు రహస్యంగా చేపట్టినట్టైతే పోలీసులు వారి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

సంస్థగత ఎన్నికలకు కమిటీలు నియామకం



విశాలాంధ్ర-జి. మాడుగుల : రానున్న సంస్థ గత ఎన్నికల కు గ్రామ కమిటీలు నియామి స్తునట్టు జి. మాడుగుల మండల ఎన్నికల పరిశీలకులు ఎస్. ఆర్ రెహమాన్ తెలిపారు. అయన ఆధ్వర్యంలో ఆదివారం కె. కో డాపల్లి, కుంబిడిసింగి, వంతల, పెద్దలోచలి, సొలభం, వంజరి, గడుతూరు, గెమ్మెలి పంచాయితీ ల్లో గ్రామ కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్. అప్పలరాజు, నాయకులు సొమెలి చిట్టిబాబు, వి. కొండలరావు, కె. కళ్యాణం, ఎస్. నాగబ్బాయి, వి. చిరంజీవి నాయుడు, ఎల్. బాలయ్య దొర, పి. భీంబాబు, ఎంపిటిసి, సర్పంచులు పాల్గొన్నారు.

సీతానగరం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు,ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు మమ్ముల నారాయణరావు తెలిపారు. ఏడాదికాలం పాటు తాను వాసవీ క్లబ్ ప్రెసిడెంటుగా కొనసాగుతానని, ఏడాదిలో క్లబ్ కార్యవర్గం తీర్మానించే ప్రతి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల చినభోగిలి గ్రామంలో శ్రీకాకుళం జిల్లా రాగోలుకు చెందిన కిమ్స్ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సుమారు 280మందికి తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. చినబోగిలి గ్రామంలో ప్రధానకూడలి వద్ద సిమెంట్ బెంచ్ ఏర్పాటు, చెప్పులు కుట్టిన వారికి సత్కారం, వ్యవసాయంచేసే రైతుకు సత్కారము, దేశానికి సేవచేసిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగికి సత్కారం చేయడం జరిగిందన్నారు. తనతోపాటు కార్యదర్శి కూర్మదాసు లక్ష్మణరావు ట్రెజరర్ కూర్మదాసు వాసు, కార్యవర్గ సభ్యులు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మమ్ముల విశ్వేశ్వరరావు, నాయకులు ఆరిశెట్టి సత్యనారాయణ ఆరిశెట్టి గోవింద్ తదితరుల సూచనలు, సలహాలుమేరకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేసేందుకు కృషిచేస్తామన్నారు. సీతానగరం మండలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గత పదేళ్ల నుండి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వాసవి క్లబ్ ,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యులకు చేయూతను అందించడం కూడా జరుగుతుందన్నారు. అందరూ సమిష్టి కృషితో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర-బెలగాం : ఎఎన్ఎంల నియామకం కోసం జులై 20 నుండి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట "నిరవధిక రిలే నిరాహార దీక్షలు" చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఇప్పటికే ఒక ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థిని మృతి చెందిందని, ప్రతీ యేటా గిరిజన విద్యా సంస్థల్లో గిరిజన విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గిరిజన మంత్రి మొదటి సంతకంకు విలువ లేకుండా రాష్ట్రంలో కూటమి పాలన ఉందని విమర్శించారు. గతంలో గిరిజన విద్యార్థులకు వైద్య సేవలు చేసిన "ఆదివాసీ ఆరోగ్య సిబ్బంది" ని తిరిగి నియమించాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. వారందరు దీక్షల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీ పేదల గృహ నిర్మాణాలు బేస్-రాహుల్ ఖురాన

విశాలాంధ్ర-సీతంపేట: మండలం మొగదార మొగదరగూడ గ్రామంలో కేంద్ర బృందం సభ్యులు రాహుల్ ఖురానా, పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మాన్ ద్వారా ఆదివాసీ పేదలకు మంజూరు చేసిన గృహ నిర్మాణాలు ఆదివాసి లబ్ధిదారులు నిర్మించుకోవడం చాలా సంతోషం అని కేంద్ర బృందం సభ్యులు రాహుల్ ఖురాన తెలిపారు. మారుమూల గిరి శిఖర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఆదివాసీలు గృహాలు చాలా సౌలభ్యంగా నిర్మించుకుంటున్నారని, ప్రభుత్వం వారికి మరింత ప్రోత్సాహం అందిస్తుంది అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిహెచ్ వెంకటేష్, పెదరామ సర్పంచ్ తిరుపతిరావు,మొగదర సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మారుమూల గిరిజన గ్రామాలకు మంచినీటి సౌకర్యం

విశాలాంధ్ర-చింతూరు: చింతూరు మండలంలోని అల్లిగూడెం, పావురా లంక, డి జగ్గారం మూడు గ్రామాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా త్రాగునీటి రిగ్గు వేయించి అనంతరం 72 వేల రూపాయల విలువగల నాలుగు బోరింగ్ హ్యాండిల్ సే ట్లను ఆదివారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామస్తులకు అందజేయడం జరిగింది. మారుమూల గిరిజన ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో గ్రామస్తులు జమాల్ ఖాన్ను త్రాగునీటి సౌకర్యం కల్పించాలని విన్నవించగా ఆయన దానికి స్పందించి . అల్లిగూడెంలో 2,దొంగల జగ్గారం,1 పావురాళ్ళంక1 మొత్తం నాలుగు బోర్లను వేయించడం జరిగింది. అనంతరం నాలుగు బోర్లకు సంబంధించి 72 వేల రూపాయల విలువగల హ్యాండిల్ సిట్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోడి వెంకయ్య. శర్యం చిట్టిబాబు. కుంజ రఘువరన్. కురా భద్రయ్య, ట్రస్ట్ సభ్యులు పీ సాల్మన్ రాజు, జాన్ ప్రకాష్, ఎస్కే షాజహాన్, అబ్దుల్వహీద్ పాల్గొన్నారు.

సంకాడ టిడిపి గ్రామ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-జీకే వీధి : జీకే వీది మండల పరిధిలోగల జీకే వీది పంచాయతీ, రింతాడ పంచాయతీ, సంకాడ పంచాయతీ లలో తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు మండల అబ్జర్వర్ తుడుము సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామకమిటీలు ఏర్పాటు చేయడమైనది. జీకే వీధిలో రింతాడాలో గ్రామ కమిటీ అధ్యక్షులు గా మొట్టడం శరభన్న దొర, ఉపాధ్యక్షులుగా వొంద్రంగి సత్యనారాయణ సంకాడ పంచాయతీ లో దేశగిరి గోవింద రావు, ఉపాధ్యక్షులిగా మామిడి సుభద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ముక్కాలి రమేష్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ జడ్పీటీసీ గంట నళినికృష్ణ, మాజీ మండల ప్రెసిడెంట్ కొర్ర బలరాం, దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, మాజీ ఎంపిటిసి మొట్టడం లక్ష్మణరావు, సాగిన రంగారావు, మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు తగ్గి శ్రీరాములు, మామిడి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ సోమశేఖరరావును సత్కరించిన హెచ్ఎం,ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయోలాజికల్ స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న గంట సోమశేఖరరావు నోయిడాలో జరిగిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రెనింగ్ ఫర్ స్టాండైజేషన్ లో జరిగిన లెర్నింగ్ సైన్స్ వయా స్టాండర్డైజేషన్ శిక్షణ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా ఆయనను ఉన్నతపాఠశాల హెచ్ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ డి.రామారావు,ఉపాధ్యాయులు సత్కరించి అభినందనలు తెలిపారు.పార్వతీపురం మన్యంజిల్లానుండి సోమశేఖరరావు ఒక్కరికే దక్కిందన్నారు.ఈనెల 24, 25తేదీల్లో రెండురోజుల్లో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగిన రెండు రోజుల పాటు జరిగిన శిక్షణలో పాల్గొని పలుఅంశాలను తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని స్కూల్ అసిస్టెంట్ సోమశేఖరరావు తెలిపారు.

నేను సైతం ప్రజల గొంతుకనవుతా...!

మన్య ప్రాంత అభివృద్ధి పురోగమనమా, తిరోగమనమా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వాలు, అధికారులు మారుతున్న కొద్దీ మన్య ప్రాంత అభివృద్ధి పురోగమిస్తుందా, లేక తిరోగమిస్తుందా అనే అనుమానం ఈ ప్రాంత ప్రజలలో కనిపిస్తుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మన్య ప్రాంతంలో ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి మారుమూల గ్రామాలకు సైతం రహదారి, రవాణా వ్యవస్థలను అభివృద్ధి పరచి ఆర్టీసీ సర్వీసులను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో చింతపల్లి, జికె వీధి మండలాలలో ఆ రోజులలో అంతంతమాత్రంగా ఉన్న రహదారుల్లోనే కొమ్మంగి, కొండవంచుల, కోరుకొండ, దేవరాపల్లి, దామనాపల్లి, కిల్తారి వంటి గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులను నడపడం జరిగిందన్నారు. ఏళ్లు గడచి, ప్రభుత్వాలు, అధికారులు మారి మన్య ప్రాంతం మరింత పురోభివృద్ధి చెందవలసిన ప్రస్తుత కాలంలో మన్య ప్రాంతం ఈ సౌకర్యాలను కోల్పోయి తిరోగమించడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు తిరిగిన ఆర్టీసీ సర్వీసులను రద్దుచేసి ఆ ప్రాంతాలలో రహదారి, రవాణా వ్యవస్థలను పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేశారన్నారు. ఇదే క్రమంలో అంతర్రాష్ట్ర రహదారి అయిన జీకే వీధి మండలం ఆర్ వీ నగర్ నుంచి సీలేరు మీదుగా పాలగడ్డ వరకు ఉన్న ప్రధాన రహదారి నిర్మాణాన్ని సైతం విస్మరించారన్నారు. గడచిన ఏడాది అల్పపీడన ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు గుమ్మిరేవుల పంచాయితీ చట్రాయిపల్లి గ్రామంలో విపత్తు సంభవించి గృహాలకు గృహాలే వరదలలో చిక్కుకొని ఒక మహిళ మరణించడంతోపాటు పలు కుటుంబాలు నిరాశ్రయులు అయిన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. అదే క్రమంలో సీలేరు, ధారకొండ, దుప్పులు వాడ, అమ్మవారి ధారకొండ, గుమ్మిరేవుల పంచాయితీలలోని గిరి గ్రామాలు అతలాకుతలం అయిన సందర్భంలో ఆ ప్రాంతంలోని బాధితులను ఆదుకునేందుకు పాలకులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఈ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. ఈ రహదారి అధ్వాన్నంగా మారడంవలన ప్రయాణికులే గాక వాహన చోదకులు, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు మార్గంగా ఉన్న ఈ ప్రధాన రహదారిని పునర్ నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రహదారి అద్వాన్నంగా ఉండడం వలన ఆర్టీసీ సర్వీసులతోపాటు ఇతర వాహనాలు త్వరగా మరమ్మత్తులకు గురయ్యే అవకాశం లేకపోలేదని అన్నారు. పురోగమించవలసిన తరుణంలో ఈ ప్రాంతం తిరోగమిస్తుండడం ఈ ప్రాంత వాసిగా తనను బాధిస్తుందన్నారు. శాసనసభ నియోజకవర్గంగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ఉన్న ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు నేడు కనుమరుగు కావడం బాధ కలిగిస్తుందన్నారు. ప్రశ్నించే తత్వం లేకపోతే పర్యవసానం ఏ విధంగా ఉంటుందో ప్రస్తుత పరిస్థితులను చూస్తే అర్థమవుతుందని, కనుక మన్య ప్రాంత అభివృద్ధి విషయంలో నేను సైతం ప్రజల గొంతుక గా నా గళాన్ని వినిపిస్తూ ప్రజల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

నోటి, దంత ఆరోగ్యం ముఖ్యం

దంత వైద్య నిపుణులు డా. శ్యామల

విశాలాంధ్ర-బెలగాం : నోటి, దంతాల ఆరోగ్యం అందరికీ చాలా ముఖ్యమని, నోటి ఆరోగ్యం వలన అన్నివిధాలా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి దంత వైద్య నిపుణులు డా. శ్యామల రాజమహంతి అన్నారు. శనివారం ఆసుపత్రిలో పలువురికి దంత చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా ఆమె దంత రోగులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పళ్ల చుట్టూ ఉన్న చిగుళ్లు మీ పళ్లను కదలకుండా ఉంచడానికి తోడ్పడతాయని, మీ చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి నోటి పరిశుభ్రతను పాటించాలని, కనీసం రోజుకి రెండు సార్లు పళ్లు తోముకోవాలని, క్రమం తప్పకుండా దంత వైద్యులను సంప్రదించాలి. మీ చిగుర్లు వాచి ఎర్రగా మారినా, చిగుళ్ల నుండి రక్తం స్రవిస్తున్నా అవి ఇన్ ఫెక్షన్ కు గురికావచ్చని దీన్ని జింజివైటిస్ అంటారని తెలిపారు. సత్వర చికిత్స నోటి ఆరోగ్యాన్ని పునరుద్ధరించడానికి సహాయ పడుతుందని, చికిత్స చేయకుండా వదిలివేస్తే చిగుళ్లవ్యాధి (పెరియోడెంటిస్) గా మారి పళ్లు ఊడిపోవచ్చునని అన్నారు.

చిగుళ్లు - రక్షణ

చిగుళ్ళ రక్షణకై డాక్టర్ డా. ఎం. దినేష్ వివరిస్తూ... ఉదయంయం, రాత్రి పడుకోబోయే ముందు పళ్లు తోముకోవడం చాలా అవసరం. బ్రష్ చేసుకోవడం వలన దంతాలు పూర్తిగా శుభ్రం కావు, పళ్ల మధ్య ఉండే అతిసన్నని సందులలోకి, దవడ చివరలో ఉండే పన్ను దాకా బ్రష్ వెళ్లకపోవచ్చు. అందువల్ల పళ్ల సందులను దారాలతో శుభ్రం చేయడం (ఫ్లాసింగ్), మౌత్ వాష్ ద్రావణంతో నోరు పుక్కిలించడం (రిన్సింగ్) వంటివి చేయాలి. ప్రతి ఆరుమాసాలకు ఒకసారి దంత వైద్యున్ని సంప్రదించాలి. దంతాలు బలంగా ఉండాలంటే చిగుళ్లు ఆరోగ్యంగా ఉండాలి. చిగురు దెబ్బతింటే దంతం నిలబడదు. చిగుళ్లకు ఇన్ఫెక్షన్ సోకితే అందులోని హానికారక బ్యాక్టీరియా గుండె జబ్బులకు దారితీయవచ్చు. ఉదయం నిద్రలేవగానే దంతాలపై కనిపించే పలుచని పొరను ప్లాక్ అంటారు. దీనిమీద బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బ్యాక్టీరియా చేరిన ఆ ప్లాక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోతే అది క్రమంగా గట్టిపడి పచ్చగా (క్యాల్కులస్) దంతాల మీద నిలిచిపోతుంది. ఇందులోని బ్యాక్టీరియా దంతక్షయానికి కారణమవుతుంది. పుట్టుకతోనే కొందరికి దంతాలు పొడవుగా ఉంటాయి. దీనివలన పైపళ్లకు, కింది పళ్లకు మధ్య ఉండే ఖాళీ తగ్గిపోతుంది. దంతాలు నిరంతరం ఒరుసుకుంటాయి. మరికొందరిలో నిద్రలో పళ్లు కొరికే అలవాటు ఉంటుంది. పళ్ళలో జరిగే ఈ నిరంతర ఒరిపిడి కారణంగా చిగుళ్లు దెబ్బతింటాయి. దంతాల సమస్య వచ్చినప్పుడు వెంటనే దంత వైద్యులను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు పొందాలని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి దంత వైద్య నిపుణులు డా. ఎం. దినేష్ తెలిపారు.

అన్ని లేబర్ చట్టాలు, కనీస వేతన చట్టాలు అమలుచేయాలి

విశాలాంధ్ర-బెలగాం: ఎపిఎస్ ఆర్టీసి హైర్ బస్సు, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు, యూనియన్ ప్రెసిడెంట్, కె.వి చారి అధ్యక్షతన ఆదివారం సుందరయ్య భవనంలో సంఘ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటరీ పి.డి ప్రసాద్, కోశాధికారి ఎస్. మన్మధరావు, సి. అశోక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, అధ్యక్షుడు చారి మాట్లాడుతూ జూన్ 10న యూనియన్ జనరల్ బాడీ నిర్వహించి ఆర్టీసీ డిఎం, జిల్లా డిపిటిఓ పర్సనల్ ఇన్చార్జ్ కి, సెక్యూరిటీ అధికారికి, అద్దె బస్సుల యజమానులకు డిమాండ్ల పత్రం జూన్ 17న ఇవ్వడం జరిగిందని, ఇంతవరకు యజమానులు, అధికారులు పట్టించుకోనందున, రేపు 30వ తేదీన జిల్లా కలెక్టర్, లేబర్ అధికారులకు వినతిపత్రం ఇచ్చి జులై 1వ తేదీన నిరసన బ్యాడ్జిలు, దశలవారీ నిరసన, ఆందోళన, నమ్మె చేపట్టాలని యూనియన్ కమిటీ పిలుపు నిచ్చిందని తెలిపారు. పార్వతీపురం డిపోలో సుమారు 33 అద్దె బస్సులలో సుమారు 70 మంది డ్రైవర్లు వనిచేస్తున్నారన్నారు. 350 కి.మీ లకు (ఓటి) రూ.16,000/-లకు గాను, 390 కి.మీ లు తిరుగుతున్న బస్సులకు (డే బెట్) రూ. 19,500/-లకు గాను, 552 కి.మీ లు తిరుగుతున్న బస్సులకు (విశాఖపట్టణం నైట్ బెట్) రూ.24,000/-లకు గాను, డ్రైవర్లకు సంవత్సరానికి 2 జతల యూనిఫామ్, ప్రతీ సంక్రాంతికి బోనస్ ఇవ్వాలని, డ్యూటీకి రావడానికి ఐడి కార్డులు ఇప్పించాలని, అన్ని లేబర్ చట్టాలు కనీస వేతన చట్టాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ..

పంచాయితీ తీర్మానంతో చాపరాయి ఐటిడీఏకు విలీనం

స్థానికులకు పదిమందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఐటిడిఏ అధికారులు

తీరా 5 మందికే ఉద్యోగ అవకాశాలు

ఏకో టూరిజంవారికి కొల్లాపుట్టు పంపించాలి

పోతంగి సర్పంచ్ డిమాండ్



విశాలాంధ్ర-డుంబ్రిగుడ: ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రంచాపరాయి జలవిహారిని పంచాయితీ తీర్మానంతో ఐటీడీఏకు విలీనం చేయడం జరిగిందని పోతంగి పంచాయితీ సర్పంచ్ వెంకట్రావు అన్నారు. ఆదివారం చాపరాయి జలవిహారిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్మానం ప్రకారం పోతంగి పంచాయితీ సంబంధించిన పదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐజిడిఏ అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు. మొదట ఐదు మందికి ఉద్యోగం కల్పించి మిగతా ఐదు మందికి దఫళ వారీగా కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని చెప్పారు. స్థానిక పంచాయతీ నిరుద్యోగ యువతకు కాదని మరో ఏడు మంది కొల్లా పుట్ ఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం సరికాదన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. గత 2009 నుంచి 2022 -23 వరకు టెండర్ ద్వారా పంచాయితీకి ఆదాయం వచ్చేదన్నారు. దాంతో చాపరాయి జలవిహారిలో పంచాయితీ నుంచి సుమారు 15 మంది యువతకు ఉపాధి అవకాశం ఉండేదని చెప్పారు. ప్రస్తుతం ఐటీడీఏ లో విలీనం చేయడం వల్ల స్థానిక నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. అప్పటి ఐటీడీఏ పీవో చాపరాయి అభివృద్ధి కొరకు పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులతో తీర్మానం చేయించి ఇక్కడి గిరిజనులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి కేవలం 5 మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం సరికాదన్నారు.స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండాఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం బాధాకరమన్నారు. స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐటిడిఏ అధికారులు మభ్యపెట్టి మోసం చేసిందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏకో టూరిజం వారికి పంపించి స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ద్వారా వచ్చే సొమ్ము, లేదా టికెట్ ద్వారా వచ్చే ఆదాయంలో 25% పంచాయితీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ చెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే చాపరాయి జలవిహారిని తాళాలు వేసి పంచాయతీ ద్వారా టెండర్ జరిగేలా పంచాయతీ తీర్మానం చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు.

పింఛన్ ఇప్పించండి సారూ..!

పీవీటిజీ వృద్దుడు ఆవేదన

విశాలాంధ్ర-జి. మాడుగుల: పింఛన్ కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయలు, అధికారులు చుట్టూ తిరిగి దరఖాస్తులు చేసుకున్న నేటికీ పింఛన్ మంజూరు కాలేదని పాంగి సన్యాసి రావు ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక జి మాడుగుల వంచాయతీ వట్టిచెరువు (గాంధీనగరం) ఆదివాసి పీవీటిజీ కులానికి చెందినపాంగి సన్యాసి రావు 67 సవంత్సరాలు వయస్సు కలిగిన ఇతనికి ఇప్పటికి వృధ్యాప్య పింఛన్ నోచుకోవడం లేదు. నిరుపేద ఆదివాసీ పి వి టి జి లకు 50సంవత్సరలకే పెన్షన్ ఇస్తాము అని చెపుతున్న ప్రభుత్వాలు ఆచరణలో కరువైందని ఆందోళన వ్యక్తం చేసాడు. అధికారులు స్పందించి ఇప్పటికైనా పింఛన్ మంజూరు చేయాలని సన్యాసి రావు వేడుకున్నాడు.

శ్రీ కూర్మావతారంలో జగన్నాథస్వామి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల చిన మేరంగి లో గుండి చా ఆలయంలో ఆదివారం జగన్నాథ స్వామి భక్తులకు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. అయితే తొమ్మిది రోజుల పాటు జరుగుతున్న ఈ ఉత్సవాలలో రోజుకొక రూపంలో దర్శనమిస్తారని ఆలయ ప్రధాన పూజారి గిరిధర్ పాత్రో తెలిపారు మంగళవారం రోజున హిరా పంచమి జులై 5వ తేదీన మారు రథయాత్ర జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ తొమ్మిది రోజులపాటు గుండి చా మందిరంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు హరే రామ హరే కృష్ణ భజన కార్యక్రమాలు జరుగుతుంటాయని ఆయన తెలియజేశారు.